రాగం : తాళం : గానం :

రచన : గిడుగు రాజేశ్వర రావు సంగీతం : కె. రామాచారి

# 4. అలుకమాని

ప || అలుకమాని మధురగీతి నాలపింప రాదటే
అలసిన ఎదలో నెచ్చెలి ఆశనించ రాదటే || అలుక ||

చ || 1 పున్నమి వెన్నెల జల్లుకు పున్నాగము పులకించెను
పిల్లగాలి గిలిగింతకు మల్లెలు తావులు చిమ్మెను || అలుక ||

చ || 2 తెలిమబ్బుల తేరులెక్కి తియ్యని తలపులు తేలెను
శరద్రాత్రి సిరులొలుకగ చంద్రుడు నిండుగ నవ్వెను || అలుక ||

చ || 3 ప్రకృతి చూడ ప్రేమమయం బ్రతుకే అనురాగమయం
వేణుగాన మాధురిలో ఈ సమయం రాగమయం || అలుక ||